
# జనవాహిణి

ప్రచురణ :తెలంగాణ, సంపుటి-08 సంచిక :98 శుక్రవారం · 2 . ఫిబ్రవరి. 2024 పేజీలు : 8 వెల : 2/-




# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా

# భారత్

వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉండబోతున్నాయని తెలిపారు. భారత్‌కు మాత్రమే ప్రత్యేకమైన 'డెమొక్రసీ, డెమొగ్రఫీ, డైవర్సిటీ' త్రయానికి దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా ఉందన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి

దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా

వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం

పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం

80 కోట్ల మంది ప్రజలకు ఉచిత రేషన్‌తో లబ్ది

పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు

జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ

ఏటా 11.8 కోట్ల రైతులకు కిసాన్ సమ్మాన్ యోజన

యధాతథంగా పన్నుల చెల్లింపు విధానం

లోక్‌సభలో మధ్యంతర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్

## మధ్యంతర బడ్జెట్‌కు కేబినేట్ ఆమోదం

కేంద్ర కేబినెట్ గురువారం సమావేశమై మధ్యంతర బడ్జెట్‌కు ఆమోదం తెలిపింది. సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో పాటు పలువురు కేంద్రమంత్రులు హాజరయ్యారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వానికి ఇదే చివరి బడ్జెట్. ఈ ఏడాది ఏప్రిల్, మే మధ్య పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న విషయం తెలిసిందే. బ్జడెట్‌కు ముందు నిర్మలా సీతారామన్ రాష్ట్రపతిని కలిశారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రికి స్వీటు తినిపించారు. అనంతరం అక్కడి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు చేరుకొని కేబినెట్ సమావేశంలో పాల్గొన్నారు.

## బడ్జెట్‌కు ముందు కేంద్రం కీలక ప్రకటన

### మొబైల్ విడిభాగాల దిగుమతి సుంకం తగ్గింపు

మధ్యంతర బడ్జెట్‌కు ముందు కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో ఉపయోగించి భాగాలపై దిగుమతి సుంకాన్ని తగ్గించింది. మొబైల్ విడిభాగాలపై దిగుమతి సుంకాన్ని 15 శాతం నుంచి 10 శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నది. సిమ్ సాకెట్లు, మెటల్ భాగాలు, సెల్యులార్ మాడ్యూల్స్, ఇతర మెకానికల్ వస్తువులపై దిగుమతి సుంకాన్ని ఇప్పుడు 5 శాతం తగ్గించనున్నట్లు కేంద్రం ప్రకటించింది. మిడిల్ కవర్, మెయిన్ లెన్స్, బ్యాక్ కవర్, జీఎస్ఎం యాంటెన్నా, పీయూ కేస్, సీలింగ్ గాస్కెట్, సిమ్ సాకెట్, స్క్రూలు, ఇతర ఎ÷-లాస్టిక్, మెటల్ మెటీరియల్‌లపై కూడా దిగుమతి సుంకాన్ని తగ్గించింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంతో భారతదేశంలో ఫోన్‌లను ఉత్పత్తి చేసే కంపెనీలకు మరింత ఊరట కలుగనుండగా.. దిగుమతి సుంకం తగ్గడంతో మొబైల్‌ఫోన్ల ధరలు సైతం తగ్గే అవకాశాలున్నాయి.

## పర్యాటకంగా లక్షద్వీప్ అభివృద్ధి

దేశంలో టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టిందని కేంద్ర అర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పార్లమెంట్‌లో గురువారం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2024-25పై మంత్రి ప్రసంగించారు. దేశంలో ఆధ్యాత్మిక టూరిజాన్ని ప్రోత్సహిస్తామని ఆమె తెలిపారు. టూరిస్ట్ హబ్ గా లక్షద్వీప్ ను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. లక్షద్వీప్ లో టూరిజం అభివృద్ధికి మౌళిక వసతులను పెంచనున్నట్లు చెప్పారామె. టూరిజాన్ని ప్రమోట్ చేసేందుకు వడ్డీలేని రుణాలు ఇస్తామన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు అయోధ్యలో రామాలయం నిర్మించామని చెప్పారు. 2047 నాటికి వికసిత్ భారతే ప్రధాని మోదీ లక్ష్యమన్నారు. దేశంలో పౌర విమానయాన రంగాన్ని బలోపేతం చేస్తున్నామని..1000 కొత్త విమానాల కొనుగోలుకు ఆర్డర్ కూడా ఇచ్చామని ఆమె తెలిపారు. ఎఫ్‌డీఐలు కూడా 2014 నుంచి 2023కి భారీగా పెరిగాయని అన్నారు.జీవ ఇంధనం కోసం ప్రత్యేక పథకాన్ని తీసుకొచ్చామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రజా రవాణా కోసం ఈ వాహనాలు అందుబాటులోకి వస్తాయి. రైల్వే సముద్ర మార్గాన్ని అనుసంధానం చేయడంపై కూడా దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. ఈ క్రమంలో పూర్తి బ్జడెట్ జూలైలో వస్తుందని నిర్మల వెల్లడించారు.

## పన్నుల విధానం యధాతథం ఎలాంటి వెసలుబాటు చూపని నిర్మల

ఉద్యోగుల పన్నుల విధానంలో ఎలాంటి మార్పు లేకుండానే నిర్మలా సీతారమన్ తన మధ్యంతర బడ్జెట్ ప్రతిపాదనలను ప్రతిపాదించారు. అసలు పన్ను విధానంలోనే ఎలాంటి మార్పులు చేయలేదు ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్. గత ఏడాది ఉన్న విధానాన్ని అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. దిగుమతి, ఎగుమతి సుంకాల్లోనూ మార్పు లేదు.. ఉద్యోగులు, వ్యాపారులు కట్టే ఆదాయ పన్ను స్లాబుల్లోనూ మార్పు లేదు.. యధాతథంగా కొనసాగనున్నట్లు ప్రకటించారు. గత బడ్జెట్లో ప్రకటించిన విధంగా స్టాండర్డ్ డిడక్షన్ అనేది 50 వేలు నుంచి 75 వేల రూపాయలకు పెంపు 2024 మార్చి నుంచి అమల్లోకి వస్తుందని.. కొత్తగా స్లాబ్ రేట్లను మార్చటం లేదని వెల్లడించారామె. ప్రస్తుతం ఉన్న పన్నుల విధానంలో ఎలాంటి మార్పులు చేయటం లేదని వెల్లడించారామె. అయినా కూడా ప్రత్యక్ష పన్నులు మూడు రెట్లు పెరిగాయని.. ఇందుకు పన్ను చెల్లింపుదారులకు అభినందలు తెలిపారామె. కార్పొరేట్ ట్యాక్స్ 30 నుంచి 22 శాతానికి తగ్గింపు అనేది గత బ్జడెట్ లో తీసుకున్న నిర్ణయం అని.. అది అమల్లోకి వస్తుందని.. కొత్తగా కార్పొరేట్ ట్యాక్సుల్లో మార్పులు చేయటం లేదని స్పష్టం చేశారామె.





## నాగోబాను దర్శించుకోబోతున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి

### నేడు సిఎం రేవంత్ రాకతో భారీగా ఏర్పాట్లు

ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా.. నేతల కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతోంది. నాగోబా జాతర మేస్రం వంశీయుల (గిరిజనుల) అతి పెద్ద పండుగ. నాగోబా జాతర వేళలో ఆదివాసీలే కాదు ఆదివాసీయేతరులు కూడా పెద్ద ఎత్తున దర్శనం చేసుకుంటారు. నేతలు సైతం భక్తి శ్రద్దలతో నాగోబాకు మొక్కులు



చెల్లించుకుంటారు.

## ఎమ్మెల్యేగా కెసిఆర్ ప్రమాణస్వీకారం

### ప్రమాణం చేయించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

### హాజరైన శ్రీధర్ బాబు తదితర బిఆర్ఎస్ నేతలు

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం మధ్యాహ్నం 12:45 గంటలకు ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. కేసీఆర్ చేత స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారానికి అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. గత ఎన్నికల్లో గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో కేసీఆర్ పోటీ చేశారు. అయితే కామారెడ్డిలో ఓడిపోయిన కేసీఆర్... గజ్వేల్‌లో విజయం సాధించారు.



## ఇది వృద్ధిరేటు ఆధారిత బడ్జెట్

### నిర్మలమ్మకు ప్రధాని మోడీ కితాబు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు సమర్పించిన మధ్యంతర బడ్జెట్ 2024-25పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. ఇది సమగ్రమైనదని, వినూత్నమైనదని వ్యాఖ్యానించారు. అభివృద్ధి కొనసాగుతుందనే విశ్వాసాన్ని కల్పిస్తోందని అన్నారు. విక్‌సిత్ భారతానికి 4 స్తంభాలైన యువత, పేదలు, మహిళలు, రైతులను ఈ మధ్యంతర బ్జడెట్ శక్తివంతం చేస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్ 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా నిలపడానికి హామీ ఇస్తోందని విశ్వాసం వ్యక్తం చేశారు.



## నిరాశజనకంగా మోడీ బడ్జెట్



### విపక్షాల విమర్శల తూటాలు

### ఉద్యోగాల కల్పన, ద్రవ్యోల్బణంపై రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి1**

మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశాజనకంగా ఉందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మోదీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వారి 'మిత్ర కాల్'బడ్జెట్లో ఉద్యోగాలను సృష్టించే ఆలోచన లేదని, అలాగే ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవటానికి ఎటువంటి ప్రణాళిక లేదని ఎద్దేవా చేశారు. దేశ భవిష్యత్తును నిర్మించడానికి కేంద్రానికి ఎలాంటి రోడ్‌మ్యాప్ లేదని అన్నారు.

# 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

మొదటి పేజీ తరువాయి

వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సుస్థిర అభివృద్ధే లక్ష్యంగా ఆర్థిక విధానాలు ఉండబోతున్నాయని తెలిపారు. భారత్‌కు మాత్రమే ప్రత్యేకమైన 'డెమొక్రసీ, డెమొగ్రఫీ, డైవర్సిటీ' త్రయానికి దేశ ప్రజల ఆకాంక్షలను సాకారం చేసే సత్తా ఉందన్నారు. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. గతంలో సామాజిక న్యాయం కేవలం రాజకీయ నినాదంగా మాత్రమే ఉండేది. కానీ, మేం దాన్ని అమలు చేసి చూపుతున్నాం. సామాజిక రుగ్మతగా మారిన వ్యవస్థీకృత అసమానతలను రూపుమాపుతున్నాం. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించింది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం. గురువారం లోక్‌సభలో తాత్కాలిక బడ్జెట్ 2024ను ప్రవేశపెడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 'గత పదేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో అనేక గుణాత్మక మార్పులు వచ్చాయి. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తున్నాయి. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నాం. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ధి పొందారు. రైతులకు కనీస మద్దతు ధరను ఎప్పటికప్పుడు పెంచుతున్నాం. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించారు.

పీఎం స్వానిధి ద్వారా 78 లక్షల వీధి వ్యాపారులకు రుణాలు మంజూరు చేశాం. మరో 2.3 లక్షల మందికి కొత్త రుణాలు ఇవ్వనున్నాం. ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా జన్ ధన్ ఖాతాలకు రూ.34 లక్షల కోట్లు బదిలీ చేశాం. దీనివల్ల ప్రభుత్వానికి రూ.2.7లక్షల కోట్లు ఆదా అయ్యింది. స్కిల్ ఇండియా మిషన్ కింద 1.4 కోట్ల యువకులకు నైపుణ్య శిక్షణ అందించాం. పీఎం ముద్ర యోజన కింద రూ.22.5 లక్షల కోట్లు విలువ చేసే 43 కోట్ల రుణాలను మంజూరు చేశామని నిర్మల అన్నారు. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన ద్వారా ఏటా 11.8 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష ఆర్థిక సాయం అందిస్తున్నాం. పీఎం ఫసల్ బీమా యోజన కింద నాలుగు కోట్ల మంది రైతులకు పంట బీమా సాయం అందుతోంది. జాతీయ విద్యా విధానం ద్వారా అనేక మార్పులు తీసుకొచ్చాం. 3000 ఐటీఐలు, ఏడు ఐఐటీలు, 16 ఐఐఐటీలు, 15 ఎయిమ్స్‌లు, 390 విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేశాం. గత పదేళ్లలో ఉన్నత విద్యలో మహిళల నమోదు 28 శాతం పెరిగిందన్నారు. భారత ఆర్థిక వ్యవస్థను సంఘటితపర్చడానికి డిజిటల్ ఇండియా చాలా కీలకం. పన్ను వ్యవస్థలో తీసుకొచ్చిన సంస్కరణల వల్ల ట్యాక్స్ చెల్లింపుదారుల సంఖ్య పెరిగింది. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం వల్ల

పొదుపులు, పెట్టుబడులకు భద్రత ఏర్పడింది. మూలధన పెట్టుబడులకు 'గిఫ్ట్' ఒక ప్రధాన మార్గంగా అవతరించింది. ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చింది. సామరస్యంతో కూడిన ప్రకృతి, ఆధునిక మౌలిక సదుపాయాలే వికసిత్ భారత్ విజన్. ఆశావహ జిల్లాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు సాయం అందిస్తుంది. భారత వృద్ధి పథంలో తూర్పు భాగంలోని రాష్ట్రాలు కీలక పాత్ర పోషించేలా కృషి చేస్తాం' అని సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే తమ లక్ష్యమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇటీవల భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు వచ్చాయి. 2014లో ప్రధాని మోదీ అధికారం చేపట్టినప్పుడు అనేక సవాళ్లు ఎదురయ్యాయి. ఆర్థిక వ్యవస్థ బలోపేతమై ప్రజలకు ఉపాధి లభించేలా ప్రజా ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. అన్ని వర్గాలు, ప్రజలందరి సమ్మిళిత వృద్ధి, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. 2047 నాటికి భారత్ ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతాం.' అని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందన్నారు. 2014కు ముందు దేశం అనేక సవాళ్లను ఎదుర్కొందన్న ఆర్థిక మంత్రి.. ఇప్పుడు పరిస్థితులు చక్కబడ్డాయన్నారు. కరోనా సంక్షోభాన్ని దేశం అధిగమించిందని చెప్పారు. పాలనలో పారదర్శకత తీసుకువచ్చామన్నారు. చిన్న బడ్జెట్‌పై భారీగా అంచనాలు ఉన్నాయని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే బడ్జెట్ లక్ష్యం అని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపట్టిన నూతన సంస్కరణలతో కొత్త పారిశ్రామిక వేత్తలు పుట్టుకొచ్చారని అన్నారు.

పదేళ్లలో ఇళ్ల నిర్మాణానికి ఎంతో కృషిచేశామని చెప్పారు నిర్మలా సీతారామన్. పదేళ్లలో దేశ ఆర్థికస్థితి ఉన్నతస్థాయికి చేరుకుందన్నారు. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందని, సబ్ కా సాత్, సబ్ కా వికాస్ లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. తమ ప్రభుత్వం సమ్మిళిత వృద్ధి ఆలోచనా విధానం గ్రామ స్థాయికి చేరి సక్సెస్ అయ్యిందన్నారు. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతోందని చెప్పారు. గతంలో సామాజిక న్యాయం అనేది రాజకీయ నినాదదంగా ఉండేదని, ఇప్పుడు తమ ప్రభుత్వంలో సామాజిక న్యాయం అనేది పనితీరుగా మారిందన్నారు. పేద మహిళ, యువత, అన్నదాతల ఆశలు, ఆకాంక్షలు, సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చామని చెప్పుకొచ్చారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. పేదరికం నుంచి పదేళ్లలో 25 కోట్ల మందికి విముక్తి కల్పించామన్నారు. జన్‌ధన్ అకౌంట్ల ద్వారా రూ. 34 లక్షల కోట్లు అందించామన్నారు. అన్నదాతల సంక్షేమం కోసం 11.8 కోట్ల మందికి ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. 4 కోట్ల మంది రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. 2014లో దేశం ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్న పరిస్థితుల నుంచి ఇప్పుడు ఎంతో మార్పు వచ్చిందన్నారు. సంస్కరణల పథంలో ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్' అనే ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ విజన్ గురించి వివరించారు. గత 10 సంవత్సరాలుగా పరివర్తన కాలం వచ్చిందని, భారత ఆర్థిక వ్యవస్థ చాలా వేగంగా పురోగమిస్తోందని అన్నారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. ఇటీవలి కాలంలో భారత ఆర్థిక వ్యవస్థలో చాలా మార్పులు కనిపిస్తున్నాయని మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. 2014లో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాక ఎన్నో సవాళ్లు ఎదుర య్యాయి. ఆర్థిక వ్యవస్థ పటిష్టం కావడానికి, ఉపాధి పొందేందుకు వీలుగా ప్రజల ప్రయోజనాల కోసం అనేక కార్యక్రమాలు, పథకాలు రూపొందించారు. సమ్మిళిత అభివృద్ధిపైనే ప్రభుత్వం దృష్టి సారించి, అన్ని వర్గాలకు, ప్రజలందరికీ అభివృద్ధి అనే చర్చ

జరుగుతోంది. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దుతామన్నారు ఆర్థిక మంత్రి. 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేయడం లో మోదీ ప్రభుత్వం విజయవంతమైందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ప్రభుత్వం సమ్మిళిత అభివృద్ధిపై దృష్టి సారించింది. పేదలు, మహిళలు, యువత, రైతుల సాధికారతపై మోదీ సర్కార్ దృష్టి పెడుతోందన్నారు. 4 కోట్ల మంది రైతులకు ఫసల్ ఇన్సూరెన్స్ స్కీమ్ ద్వారా ప్రయోజనం పొందుతున్నారన్నారు. 78 లక్షల మంది విక్రేతలకు పీఎం స్వానిధి పథకం కింద సహాయం అందించడం జరిగిందన్నారు. జన్ ధన్ ద్వారా నేరుగా రూ.34 లక్షల కోట్ల నగదు బదిలీ అయిందన్నారు నిర్మలా సీతారామన్. పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా 11.8 కోట్ల మంది రైతులకు ప్రభుత్వ సహాయం అందించామని, కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామని ఆర్థిక మంత్రి తెలిపారు. దేశంలోని అన్నదాత ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ప్రధానమంత్రి ఫసల్ యోజన ప్రయోజనం 4 కోట్ల మంది రైతులకు అందించడం జరుగుతుంది. 300 యూనివర్శిటీలు స్థాపించి మూడో వంతు మహిళలకు రిజర్వేషన్ కల్పించామని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. దేశ ప్రజలు భవిష్యత్తు వైపు చూస్తున్నారని నిర్మలా సీతారామన్ అన్నారు. మోదీ సర్కార్ పట్ల ఆశాజనకంగా ఉన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో ముందుకు సాగుతున్నాం. ఆర్థిక వ్యవస్థలో సానుకూల మార్పులు కనిపిస్తున్నాయి. సబ్‌కా సాథ్ సబ్‌కా వికాస్ కోసం ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రతి ఇంటికి నీరు, అందరికీ విద్యుత్, గ్యాస్, ఆర్థిక సేవలు, బ్యాంకు ఖాతాలు తెరిపించేందుకు మా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఆహార ధాన్యాల సమస్యలను పరిష్కరించామని, 80 కోట్ల మందికి ఉచితంగా ఆహార ధాన్యాలు అందించామని ఆర్థిక మంత్రి తెలిపారు. ప్రాథమిక అవసరాలు నెరవేరాయి. దీని కారణంగా గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆదాయం పెరిగింది. 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుంది, ప్రజలకు సాధికారత కల్పించేందుకు కృషి చేస్తున్నామని వివరించారు.

# నిరాశజనకంగా మోడీ బడ్జెట్

### విపక్షాల విమర్శల తూటాలు

### ఉద్యోగాల కల్పన, ద్రవ్యోల్బణంపై రాహుల్ విమర్శలు

మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశాజనకంగా ఉందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మోదీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. వారి 'మిత్ర కాల్'బడ్జెట్లో ఉద్యోగాలను సృష్టించే ఆలోచన లేదని, అలాగే ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కోవటానికి ఎటువంటి ప్రణాళిక లేదని ఎద్దేవా చేశారు. దేశ భవిష్యత్తును నిర్మించడానికి కేంద్రానికి ఎలాంటి రోడ్‌మ్యాప్ లేదని అన్నారు. మరోవైపు దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను పరిష్కరించేందుకు ఈ కేంద్ర బడ్జెట్ ప్రయత్నించడం లేదని కేరళ సీఎం పినరయి విజయన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో మధ్యంతర బడ్జెట్‌పై డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ మాట్లాడుతూ బడ్జెట్లో ప్రత్యేకత ఏమీ లేదన్నారు. మెరుగైన భవిష్యత్తుకు సంబంధించి ఎలాంటి వాగ్దానాలు కనిపించడం లేదని చెప్పారు. వచ్చే పూర్తి బడ్జెట్ కోసం తాము ఎదురుచూస్తున్నామని, అయితే దానిని భారత్ కూటమి సమర్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ మధ్యంతర బడ్జెట్‌ను డల్‌గా అభివర్ణించారు. ఈ బడ్జెట్ ఎక్కడుంది ఏదైనా ప్రకటన ఉందా అని ప్రశ్నించారు. ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఏదైనా ప్రయత్నం ఉందా? విదేశీ రుణాన్ని తగ్గించుకోవడానికి ఏమైనా పరిష్కారాలు ఉన్నాయా? ద్రవ్యోల్బణం, నిరుద్యోగం గురించి ఏమైనా చెప్పారా? అంటూ ప్రశ్నలు సంధించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన వెంటనే, రైతులు, కార్మికులు, యువత, మహిళల గురించి మాట్లాడే భారత బడ్జెట్ వస్తుందని తాము తీసుకొస్తామని హామీ ఇచ్చారు. మధ్యంతర బడ్జెట్ పేరుతో మోదీ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల లాలీపాప్ ఇచ్చిందని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి నీలభ్ శుక్లా మండిపడ్డారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి సమస్యల పరిష్కారానికి ఎలాంటి బ్లూప్రింట్‌ను సమర్పించని ఈ బడ్జెట్ ప్రభుత్వానికి ఇష్టమైన పారిశ్రామికవేత్తలకు మాత్రమే ప్రయోజనం చేకూరుస్తుందన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ఎమ్మెల్యేగా కెసిఆర్ ప్రమాణస్వీకారం

### ప్రమాణం చేయించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

### హాజరైన శ్రీధర్ బాబు తదితర బిఆర్ఎస్ నేతలు

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం మధ్యాహ్నం 12:45 గంటలకు ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఛాంబర్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. కేసీఆర్ చేత స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారానికి అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు హాజరయ్యారు. గత ఎన్నికల్లో గజ్వేల్, కామారెడ్డి నియోజకవర్గాల్లో కేసీఆర్ పోటీ చేశారు. అయితే కామారెడ్డిలో ఓడిపోయిన కేసీఆర్... గజ్వేల్‌లో విజయం సాధించారు. అయితే తుంటి ఎముక శస్త్ర చికిత్స కారణంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం ఆలస్యమైంది. ఈరోజు గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణం చేశారు. మధ్యాహ్నం 12 తర్వాత అసెంబ్లీకి చేరుకున్న కేసీఆర్.. ముందుగా అసెంబ్లీలోని ఎల్ఓపీ కార్యాలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆపై స్పీకర్ ఛాంబర్‌కు చేరుకుని ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. కేసీఆర్ ప్రమాణ స్వీకారానికి రావాల్సిందిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నేతలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కూడా ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు. కాగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక నిర్వహించిన తొలి అసెంబ్లీ సమావేశాల్లో కొత్తగా ఎన్నికైన వారు ఎమ్మెల్యేలుగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే తుంటి ఎముక ఫ్యాక్చర్ కారణంగా కేసీఆర్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయలేదు. గతేడాది డిసెంబర్‌లో ఫాంహౌస్‌లోని బాత్రూమ్‌లో జారిపడిన కేసీఆర్‌కు తుంటి ఎముక విరిగింది. దీంతో ఆయనకు వైద్యులు తుంటి ఎముక శస్త్ర చికిత్స చేశారు. కొద్దిరోజుల పాటు చికిత్స అనంతరం కేసీఆర్ డిశ్చార్జ్ అయ్యారు. ఆ తరువాత ఇంటిలోనే మాజీ ముఖ్యమంత్రి విశ్రాంతి తీసుకున్నారు. తుంటి ఆపరేషన్ తర్వాత కేసీఆర్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నారు.

మొదటి పేజీ తరువాయి

# నాగోబాను దర్శించుకోబోతున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి

### నేడు సిఎం రేవంత్ రాకతో భారీగా ఏర్పాట్లు

ఆదివాసీల ఆరాధ్య దైవం నాగోబా.. నేతల కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతోంది. నాగోబా జాతర మేస్రం వంశీయుల (గిరిజనుల) అతి పెద్ద పండుగ. నాగోబా జాతర వేళలో ఆదివాసీలే కాదు ఆదివాసీయేతరులు కూడా పెద్ద ఎత్తున దర్శనం చేసుకుంటారు. నేతలు సైతం భక్తి శ్రద్ధలతో నాగోబాకు మొక్కులు చెల్లించుకుంటారు. అలా మొక్కులు చెల్లించుకుని, దర్శించుకున్న వారిలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి ముందు వరుసలో నిలిచారు. తాజాగా సీఎం హోదాలో తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి దర్శించుకోబోతున్నారు. కెసిఆర్ సిఎంగా ఉండగా నాగోబాను దర్శించుకోలేక పోయారు. తెలంగాణ రాష్ట్ర పండగగా కొనసాగుతున్న నాగోబాకు తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా ఫిబ్రవరి 2 న రేవంత్ రెడ్డి రాబోతున్నారు. రేవంత్ రెడ్డి తొలిసారిగా ఎంపీ పదవిలో కొనసాగిన సమయంలో.. 2021 ఏప్రిల్ 20న ఇంద్రవెల్లి మండలానికి వచ్చి నాగోబాను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆ తరువాత ఇంద్రవెల్లి అమరవీరుల స్తూపాన్ని సందర్శించి నివాళులర్పించారు. పీసీసీ అధ్యక్షుడిగా నియమితులయ్యాక.. అదే ఏడాది 9 ఆగస్టు 2021న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లిలో నిర్వహించిన 'దళిత-గిరిజన' దండోరా భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. మరుసటి ఏడాది 29 జనవరి 2022న నాగోబాను ముచ్చటగా మూడవసారి దర్శించుకున్నారు. ఆ సమయంలో మరొసారి నాగోబా కు మీరు రావాలని.. ముఖ్యమంత్రిహోదాలో మా దైవాన్ని దర్శించుకోవాలని.. ఆ సమయం దగ్గరలోనే ఉందని.. మెస్రం వంశస్థులు ఆశీస్సులు అందించడం.. సరిగ్గా రెండేళ్లకు ఆ కల నెరవేరడంతో తొలి తెలంగాణ ముఖ్యమంత్రిగా నాగోబాను సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకోబోతున్నారు. పీసీసీ ఛీఫ్ గా నాగోబాను దర్శించుకున్న సమయంలో నాగోబా మురాడి దేవాలయ అభివృద్ధి కోసం సొంతంగా నిధులు అందజేస్తానని వారికి హామీ ఇచ్చారు. రూ.40 లక్షలు మేస్రం వంశీయులకు అందజేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ముచ్చటగా నాలుగోసారి సీఎం హోదాలో తొలిసారి రేవంత్ రెడ్డి నాగోబా ఆలయాన్ని దర్శించుకోబోతున్నారు. అందుకు అన్ని ఏర్పాట్లు చేశారు అధికారులు. ముఖ్యమంత్రి తొలి పర్యటన కావడం.. ఛలో ఇంద్రవెల్లి పేరిట విజయభేరి భారీ బహిరంగ సభ నిర్వహించనుండటంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొండత ఉత్సాహం కనిపిస్తోంది. నాగోబాను దర్శించుకున్న ముఖ్యమంత్రుల్లో ముగ్గురు ముఖ్యమంత్రులు ఉమ్మడి రాష్ట్రాన్ని ఏలిన దిగ్గజ నేతలే కావడం విశేషం. మొట్టమొదటిసారి 1995లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు నాగోబా ను దర్శించుకున్నారు. ఆ సమయంలో నాగోబా ఆలయం శిథిలావస్థలో ఉండటంతో ఆలయ అభివృద్ధికి కోటి రూపాయల నిధులను అభివృద్ధి కోసం విడుదల చేశారు. ఆరేళ్ల తర్వాత 2001లో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా కెస్లాపూర్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఆదివాసీ గిరిజనుల ప్రగతి కోసం పలు సంక్షేమ పథకాలను నాగోబా నుండే ప్రారంభించారు. మరో ఆరేళ్ల తర్వాత 2006లో పల్లెబాట కార్యక్రమంలో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముచ్చటగా మూడవ ముఖ్యమంత్రిగా నాగోబాను దర్శించుకున్నారు. కెస్లాపూర్ , ఇంద్రవెల్లిలో పర్యటించి రైతుల కోసం సాగునీటి పథకాలు మంజూరు చేశారు. ఆ తర్వాత 2014 లో తెలంగాణ ఏర్పాటైన తర్వాత మొట్టమొదటి సారిగా దశాబ్దం తర్వాత తొలి ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి రానున్నారు.

# టీడీపీ కృషి మరువ లేనిది..

### కాంగ్రెస్ గెలుపు కోసం నిద్ర పోకుండా పని చేశారు

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు

టీడీపీ కృషి మరువ లేనిదని, కాంగ్రెస్ గెలుపు కోసం నిద్ర పోకుండా పని చేశారని రెవెన్యూ, ఐ అండ్ పీఆర్, గృహ నిర్మాణశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా సీపీఐ, టీడీపీ, ప్రజాపంథా కార్యాలయాలకు వెళ్లి ఆత్మీయ సమావేశాల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. టీడీపీ నిద్ర పోకుండా కాంగ్రెస్ గెలుపు కోసం పని చేశారని అన్నారు. అహంకార పూరిత ప్రభుత్వంను ఓడించేందుకు టీడీపీ కృషి మరువ లేనిదన్నారు. జిల్లా రాజకీయాల్లో అహంకారానికి మేము ఎప్పుడు వెళ్ళామన్నారు. మాకు సహకరించిన వారిని ఎప్పుడు మార్చి పోమని తెలిపారు.ప్రజల అవసరం కోసం మేము మీ పోరాటం వుంటుందన్నారు. భవిష్యత్తులో కుడా మీతో మేము వుంటామన్నారు. చిత్తశుద్ధితో అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామన్నారు. ఒకే లోనే మీ పార్టీ మేము పని చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వాన్న గద్దె దించడానికి సీపీఐఎంఎల్ ప్రజా పందా సహకరించిందని అన్నారు. నాకు ఎన్నికలలో పాలేరులో మంచి గా సహకరించారని తెలిపారు. వందకు వంద శాతం అభయ హస్తం ద్వారా ఆరు గ్యారెంటీలను అమలు పర్చుతామని తెలిపారు. కాగా.. మహబూబాబాద్ జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నేటి పర్యటన రద్దైన విషయం తెలిసిందే.. మహబూబాబాద్, మరిపెడలో నిర్వహించవలసిన కాంగ్రెస్ పార్టీ సమావేశాలు వాయిదా వేస్తున్నాట్లు నాయకులు ప్రకటించారు. అనంతరం ఖమ్మం జిల్లాలో పర్యటించారు.

# ఇదే నాకు చివరి టర్మ్..

### వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయను

### నేను, సిఎం రేవంత్ మిత్రులం..

### మీమిద్దరం కలిస్తే తప్పేంటి..!

### ఎమ్మెల్యే మల్లారెడ్డి సంచలన వ్యాఖ్యలు

సీఎం రేవంత్, నేను ఇద్దరం కలిస్తే తప్పేంటని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో మల్లా రెడ్డి మాట్లాడుతూ.. మళ్ళీ పోటీ చేయనని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను.. రేవంత్ పాత మిత్రులమని, టీడీపీ వాళ్ళమని తెలిపారు. కీసర ఆలయం కార్యక్రమంకు పిలిచెందుకు సీఎం రేవంత్ ను కలుస్తాం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నీ కలిస్తే తప్పు ఎందుకు ? ఆయన రాష్ట్రానికి సీఎం కదా ? అన్నారు. త్వరలో గోవాలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తా అని ప్రకటించారు. ఇప్పటికే గోవాలో హెూటల్ కొన్నానని అన్నారు. హైదరాబాద్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారం స్లో అయ్యిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం వాళ్లకు షాక్.. మేము రాకపోవడం మాకు షాక్ అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాజాగా మేడ్చల్ బీఆర్ ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మల్లారెడ్డి.. ఇదే తనకు చివరి టర్మ్ . ప్రస్తుతం 71 ఏళ్ల వయసున్న మల్లారెడ్డి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయనని ప్రకటించిన విషయం తెలిసిందే. తనకు అండగా నిలిచిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను ఒకసారి ఎంపీగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని.. కార్యకర్తలు, ప్రజల అండదండలతో ఒకసారి మంత్రిని కూడా చేశానని మల్లారెడ్డి గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు 95 శాతం న్యాయం జరిగిందని మల్లారెడ్డి అన్నారు. భవిష్యత్తులో ప్రజాసేవ చేస్తానన్నారు. 2014లో తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చిన మల్లారెడ్డి మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. అనంతరం మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో గులాబీ కండువా కప్పుకున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించారు. కేసీఆర్ కేబినెట్‌లో కార్మిక శాఖ మంత్రిగా పనిచేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మేడ్చల్ నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించారు. ఇక ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి మల్కాజిగిరి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

# మెట్రో మార్నింగ్ ఆఫర్..

### స్మార్ట్ కార్డ్‌పై 10 శాతం తగ్గింపు

హైదరాబాద్ వాసులకు మెట్రో రైలు అధికారులు శుభవార్త అందించారు. కేబీఆర్ పార్కులో వాకింగ్ కు వెళ్లే వారి కోసం ఎల్ అండ్ టీ మెట్రో ప్రత్యేక ఆఫర్ ప్రకటించింది. ఉదయం 6 నుంచి 8 గంటల మధ్య, రాత్రి 8 నుంచి 11.59 గంటల మధ్య మెట్రోలో ప్రయాణించే వారికి స్మార్ట్ కార్డ్‌పై 10 శాతం తగ్గింపును ప్రకటించింది. నగరంలో ఎక్కడి నుంచైనా మెట్రోలో ప్రయాణించి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వద్ద దిగే వారికి సూపర్ ఆవర్స్‌లో ఈ రాయితీ ఇస్తున్నట్లు మెట్రో అధికారులు తెలిపారు. కేబీఆర్‌లోని పార్కులో ఉదయం, రాత్రి వేళల్లో వాకింగ్ చేసే వారికి ఈ ఆఫర్ ప్రత్యేకంగా వర్తిస్తుంది. చాలా మంది వాకింగ్ కు కేబీఆర్ వస్తుంటారని దీంతో ఈ ఆఫర్ ఉపయోగించుకోవాలని సూచించారు మెట్రో అధికారులు. అంతే కాకుండా.. ట్రాఫిక్ నియంత్రణ తగ్గించేందుకు ఆఫర్ ప్రకటించామని తెలిపింది. వాకర్స్ చాలా మంది కార్లు వేసుకుని వస్తుంటారని దాని వల్ల ఎక్కడ పార్కింగ్ చేయాలో సతమతమౌతుంటారని తెలిపారు. కాబట్టి కార్లు ఉపయోగించుకోకుండా వాకర్స్ అందరూ మెట్రోను ఉపయోగించుకోవాలని సూచించారు. దీంతో ట్రాఫిక్ కు అంతరాయం ఉండదని తెలిపారు. ఇక కేబీఆర్ పార్క్ కు వాకింక్ కోసం వెళ్లేవారు ఈ ప్రత్యేక బంపర్ ఆఫర్ అనే చెప్పాలి.కాగా.. సాధారణంగా మెట్రో రైళ్లు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు నడుస్తాయి. కానీ.. నూతన సంవత్సర వేడుకలు హైదరాబాద్ వాసులకు మెట్రో రైలు అధికారులు శు భవార్త అందించిన విషయం తెలిసిందే.. డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు రైళ్లను నడపాలని మెట్రో రైలు నిర్ణయించింది. డిసెంబర్ 31 అర్ధరాత్రి 12.15 గంటల వరకు మెట్రో సేవలు నడుస్తున్నట్లు మెట్రో రైల్ ఎండీ వెల్లడించారు.

## సర్పంచులకు పంచ్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

### - పది పాస్ అయితేనే సర్పంచ్ పదవి



కామారెడ్డి ఫిబ్రవరి 01 జనవాహిని కేంద్ర ప్రభుత్వం కొత్త ముసాయిదా చట్టాన్ని తీసుకొని వచ్చింది పది పాస్ అయితేనే సర్పంచ్ పదవి వరించేలా కొత్త చట్టాన్ని కేంద్రం తీసుకొని వచ్చింది ఈ చట్టాన్ని అంగీకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఈ విషయంపై తెలంగాణలోని విద్యావేత్తలంతా కేంద్ర ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందంటూ కొనియాడారు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రజాప్రతినిధులు దేశంలోని ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారు

## సర్పంచ్, ఉప సర్పంచ్ల కు ఘన సన్మానం



తాండూర్, యాలాల ఫిబ్రవరి 1 జనవాహిని న్యూస్ :- వికారాబాద్ జిల్లా యాలాల మండలం రాఘవపూర్ గ్రామ సర్పంచ్ గంగన్ పల్లి లక్ష్మీదేవి, ఉప సర్పంచ్ మ్యాతరి నర్సిములు, పాలక వర్గం సభ్యులు వార్డు సభ్యులు సంగెమ్ శేఖర్, వడ్డె కృష్ణయ్య, ఖాంజపురం సత్యమ్మ, వడ్డె లచ్చమ్మ, బహదూర్ రాములమ్మ, వడ్డె ఉషణమ్మ, కుర్వ సరోజ లనుగ్రామ పెద్దలు, యువకులు ఘనంగా సన్మానించారు. గడిచిన ఐదు సంవత్సరాలపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం సహకరించాలని గుర్తించారు. రాజకీయ పదవులు ఐదేళ్లకోసారి పదవులను కోల్పోయి మరల ప్రజా ప్రతినిధిగా ఎంపిక అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రజలకు చేసిన సేవలు మరువలేని వని మీరు చేసిన అభివృద్ధి పనులు చరిత్రలో నిలిచిపోతాయన్నారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పెద్దలు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ లో పట్టపగలే భారీ చోరీ

### - పది తులాల బంగారం, రూ 60వేలు నగదు అపహరణ

(తౌటు దిలీప్ హుస్నాబాద్ రిపోర్టర్) హుస్నాబాద్ పట్టణంలోని నాగారం రోడ్డు చౌరస్తా సమీపంలో నివాసం ఉండే వెల్దండి రాజేంద్రప్రసాద్ అనే వ్యక్తి ఇంట్లో మంగళవారం మధ్యాహ్నం చోరీ జరిగింది. తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడిన దుండగులు తదితులాల బంగారం, 60000 నగదును అపహరించుకుపోయారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజేంద్రప్రసాద్ తో పాటు ఆయన భార్య ఇంటికి తాళం వేసి పనిమీద వేరే గ్రామానికి వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చే సరికి తలుపులు తెరిచి ఉండడం, బీరువా మొత్తం చెల్లాచెదురుగా ఉండడంతో వెంటనే పోలీసుల సమాచారం ఇచ్చారు. పోలీసులు క్లూస్ టీమ్ తో విచారణ జరుపుతున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సీతారాంపూర్ గ్రామ ప్రజలకు నా ధన్యవాదములు....

### - గోలి బాపురెడ్డి



కరీంనగర్:(చిట్యాలబాబు) చిగురుమామిడి మండలం సీతారాంపూర్ గ్రామ సర్పంచ్ గా పదవి కాలం ముగియడం తో బాగోద్వేనికి గురయ్యారు బాపు రెడ్డి గారు 2018 సర్పంచ్ ఎన్నికలో నామీద ప్రేమ తో నను నామి ఓట్లు వేసి గెలిపించిన నా సీతారాంపూర్ ప్రజల అందరికి ఎలా అప్పుడు రుణపడి ఉంటా...గ్రామం లో మీ అందరి సాకారం తో ఎన్నో అభివృద్ధి పనులు చేసుకున్నాము.ఎన్నో ఆడకులు ఎన్నో అవమానాలు ఎదురుకొని నిరంతరం ప్రజల కోసం పని చేశా...మన గ్రామం లో చిరికల కోరిక గ్రామ పంచాయతీ భవనం నిర్మిచ్చుకునం..అభివృద్ధి పనులు సీసీ రోడ్డులు,స్మశానవటిక మరి ఎన్నో పనులు చేసింది మీ అందరికి తెలిసిందే.మంచికి చెడుకు ముందు ఉండి నడిపిచ్చిన.నన్ను నమ్మిన ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉన్న..5 సంవత్సరాలు మీ కోసం ఎన్నో సేవలు చేశాను.. గ్రామ ప్రజల సహకారం ఎప్పుడూ నాతోనే ఉంటుందని కోరుకుంటూ మీ అందరికీ మరొకసారి ధన్యవాదాలు..

# సర్పంచ్ పదవికే వన్నె తెచ్చారు

### బిజ్వార్ సర్పంచును సన్మానించిన యువకులు

### ఐదేండ్లు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు

### గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి



తాండూర్ ఫిబ్రవరి 01 ప్రజా జ్యోతి :- సర్పంచ్ పదవికే వన్నెతెచ్చారని తాండూర్ మండలం బిజ్వార్ గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డిని కలిసిన బిజ్వార్ గ్రామ యువకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారంతో సర్పంచ్ పదవి కాలం ముగియడంతో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద యువకులు, గ్రామస్తులు కలిసి సర్పంచుకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు మహిళలు గ్రామస్తులు గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డిని శాలువా పూలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు యువకులు మాట్లాడుతూ గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన నాటినుండి నేటి వరకు ఆ పదవికే వన్నె తెచ్చారని గుర్తు చేశారు. నియోజకవర్గంలోనే ఎక్కడ లేని విధంగా గ్రామాలలో అండర్ డ్రైనేజీ సిసి రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేసి ఆదర్శంగా నిలిపారన్నారు. అంతేకాదు ఎన్నో ఏండ్ల నుండి ఎదురుచూస్తున్న రెండు గ్రామాల మధ్య వంతెన నిర్మాణం కోసం పోరాడి ప్రభుత్వం ద్వారా నిధులు విడుదల చేయించారని గుర్తు చేశారు. మళ్ళీ అవకాశం ఉంటే ఈ గ్రామానికి ఇలాంటి సర్పంచు ఉండాలని యువకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పదవికి మాత్రమే విరమణ ప్రజాసేవకు లేదు విరమణ

### - గ్రామ అభివృద్ధి కోసం సర్పంచులు చేసిన కృషి అభినందనీయం

### - ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన సర్పంచుల సేవలు మరువలేనివి

### హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస సుభాష్





సిద్దిపేట:హుస్నాబాద్ (జనవాహిని ప్రతినిధి టి. రాజేందర్) మండల ప్రజా పరిషత్ కార్యాలయం హుస్నాబాద్ లోసర్పంచుల పదవీకాలం జనవరి 31న ముగియడంతో మండలంలోని సర్పంచులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా ఎంపీపీ గారు మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధికి సర్పంచులు చేసిన సేవలు అభినందనీయమన్నారు. గ్రామాల్లో కొత్తగా గ్రామపంచాయతీ నిర్మాణం, రైతు వేదికలు, ప్రకృతి వనాలు, స్మశానవాటికలు, హరితహారం వైకుంఠధామాలు, డంపింగ్ యార్డు ,హెల్త్ సబ్ సెంటర్లు అంగన్వాడి కేంద్రాలు, కమ్యూనిటీ హాల్, వాటర్ ట్యాంకులు, ట్రాక్టర్లు, సిసి రోడ్లు .. ఇలా ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశారని, నిస్వార్థంతో సేవలందించిన ప్రజా ప్రతినిధులుగా సర్పంచ్లు చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోతారని ,ఐదు సంవత్సరాలుగా ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ.. అహర్నిశలు బాధ్యతగా పనిచేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం రెడ్డి, ఎం .పి.ఒ సత్యనారాయణ, ఎ .పి.ఒ మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్ లు, ఎ .ఇ లు, మండల పరిషత్ సిబ్బంది, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించిన జీ.ఎం లు



పెద్దపల్లి బీరామగిరి :(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) తేది:01-02-2024 ఫిబ్రవరి ఐదవ తేదీ నుండి వివిధ గనులలో, విభాగాల్లో నిర్వహించనున్న మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాల పై కార్మిక సంఘల నాయకులు, అధికారులు, ఉత్తమ ఉద్యోగులతో గురువారం ఆర్జి-3 జీ.ఎం శ్రీ కే.వెంకటేశ్వర్లు, లిఏ.పి.ఏ జీ. ఎం శ్రీ. కె. వెంకటేశ్వర్లు జీ.ఎం కార్యాలయం నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించటం తో పాటు నాణ్యత ప్రమాణాలు పాటించడం, సంక్షేమం, సంస్థ అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా ఏ విధంగా పనిచేయాలన్న విషయాలపై వివిధ గనుల లో, విభాగాల్లో ఉద్యోగులకు అవగాహన కల్పించే విధంగా మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, ఐ.ఎన్. టీ.యు.సి బ్రాంచ్ సెక్రటరీ ఎస్. సమ్మయ్య,అధికారుల సంఘం అధ్యక్షుడు సి.హెచ్. వెంకట రమణ,ఏరియా ఇంజనీర్లు పీ.ఎలీషా,సీతారామం, ఎస్ ఓ టు జి .ఎం లు డి. బైద్య, జీ.రఘు పతి,ఫైనాన్స్ ఏజీఎం పి. శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారులు ఎన్. రాధ కృష్ణ,కే. నాగేశ్వరరావు, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, డి.జీ.ఎం సి. హెచ్.పీ కాశీ విశ్వేశ్వర రావు, ఏ.ఐ.టీ.యు.సి బ్రాంచ్ సెక్రటరీ ఎం. ఆర్.సి.రెడ్డి, లతో పాటు వివిధ గనుల,విభాగాలకు చెందిన యునియన్ ప్రతినిధులు,అధికారుల సంఘం ప్రతనిధులు, ఉత్తమ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## బెల్లం శ్రీనివాస్ పేద కుటుంబానికి 3000 వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేత



పెద్దపల్లి :రామగిరి: (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్ ). ఇటీవల రోడ్డు ప్రమాదంలో పాస్టర్ మధుసూధన్ గారి భార్యకు కాలు విరిగిపోయి ఇబ్బంది పడుతున్నారని విషయం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మోల్మూరి శ్రీనివాస్ గారి దృష్టికి తీసుకురాగానే ఇట్టి విషయాన్ని బెల్లం శ్రీనివాస్ గారికి తెలిపిన వెంటనే 3 వేల రూపాయల నిత్యవసర సరుకులు వారి కుటుంబానికి ఈరోజు ఇవ్వడం జరుగింది. లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఎప్పుడు పేదలకు సేవ చేయడానికి ఎల్లప్పుడూ పనిచేస్తుందని,విషయం తెలిసిన వెంటనే స్పందించిన బెల్లంకొండ జ్యోతి శ్రీనివాస్ గారిని అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, లైన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి గారు, అర్ జి 3 లైజర్ ఆఫీసర్ గడ్డం శ్రావణ్ కుమార్, సివిల్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ బెల్లం జ్యోతి శ్రీనివాస్,డాక్టర్ శరణ్య మారుతి, లు పాల్గొన్నారు

# జనవరి నెలలో ఆర్.జి.3 ఏరియా ఉత్పత్తి 113 శాతం మరియు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఉత్పత్తి 120 శాతం

పెద్దపల్లి :రామగిరి: (జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) జనవరి నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత,రవాణా వివరాలను ఆర్.జి-3 ఏరియా జి.ఎం శ్రీ ఎన్. సుధాకరరావు, ఏ .పీ. ఏ జీ ఎం శ్రీ కే.వెంకటేశ్వర్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆర్.జి.3 ఏరియా జి.యం శ్రీ ఎన్. సుధాకరరావు మాట్లాడుతూ జనవరి నెలలో ఆర్.జి.3 ఏరియాకు నిర్దేశించిన 5.70 లక్షల టన్నులకు గాను 6.42 లక్షల టన్నులు అనగా 113 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు 100 శాతం మట్టి తీయడం మరియు 8.86 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. ఓ.సి-2 ఉపరితల గని విస్తరణ కోసం చేపట్టినటువంటి భూ సేకరణ ప్రక్రియలో భాగంగా సంబంధిత గ్రామాల ప్రజలు సహకరించాలన్నారు. వారికి చట్ట ప్రకారం రావాల్సిన వాటన్నింటినీ ఇవ్వడంకోసం సంస్థ యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. అలాగే అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.యం. శ్రీ కె . వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జనవరి నెలలో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాకు నిర్దేశించిన 1.49 లక్షల టన్నులకుగాను 1.79 లక్షల టన్నులు అనగా 120 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు 1.88 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో నిర్దేశించిన లక్ష్యాలకనుగుణంగా పని చేయడానికి కృషి చేస్తామన్నారు. అందరము



కలసి కట్టుగా పనిచేసి భద్రత తో నిర్దేశించిన లక్ష్యాలను సాధించు కోవాలని,ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే ఉన్నాయని, ఈ ఆర్థిక సంవత్సరానికి ఏరియా లకు నిర్దేశించిన లక్ష్యాలను సాధిస్తూ, సింగరేణి సంస్థ నిర్దేశించుకున్న లక్ష్యాలను అధిగమించడానికి అందరము కృషి చేయాలని వారు అన్నారు.

# చిత్ర లేఖనం పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం






పెద్దపల్లి:రామగిరి:(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) ఈరోజు గణతంత్ర దినోత్సవ సందర్భంగా జివర్ సేన అధ్వర్యంలో తేదీ :26-012024 నాడు కల్వచర్ల గ్రామంలో నిర్వహించిన చిత్ర లేఖనం పోటీలో అనేక మంది చిన్నారులు పాల్గొన్నారు.దేశ భక్తి ప్రధాన అంశంగా తీసుకొని చిత్రాలు వేసిన చిన్నారులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి గారు మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగ ఫలితంగా ఈరోజు మన హక్కులు సాదించుకొగలిగము.అలాగే భారత రాజ్యాంగ ప్రధాన రూపశిల్పి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారు చెప్పినట్టు 'రాజ్యాంగం కేవలం న్యాయవాదులు సమర్పించిన పత్రం కాదు. ఇది దేశ ప్రజల జీవితాలను నడిపే వాహనం. దీని స్ఫూర్తి ఎల్లప్పటికీ నిలచి ఉంటుంది' అని చాలా గొప్పగా చెప్పారు. చిన్న పిల్లల్లో దేశభక్తి నింపాలనే సదుద్దేశంతో జివిర్ సేన మరియు లైన్స్ క్లబ్ సెంటినరి కాలని అధ్వర్యంలో చిత్రలేఖనం పోటీలను నిర్వహించడం అభినందనీయం అని, ఇలాంటి పోటీలు ప్రతిభను బయటకు తీసుకురావడానికి ఉపయోగపడతాయని మరియు ఈ పోటీలకు ఆర్గనైజర్ గా పని చేసిన లైన్స్ క్లబ్ డైరెక్టర్ డా. శరణ్య ను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అనంతరం 45 మంది పాల్గొన్న ఈ పోటీలలో 12మంది విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి, లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మొల్మురీ శ్రీనివాస్,లైన్స్ క్లబ్ డైరెక్టర్స్ కళాధర్ రెడ్డి, డాక్టర్. శరణ్య,జివియర్ సేన సభ్యులు మేకల మారుతి, అనవేని కుమార్, గొల్లపల్లి అభిలాష్,దోంతుల మారుతి తదితరులు పాల్గోన్నారు.



# అల్ట్రా కాంక్రీట్ కంపెనీ లారీ డ్రైవర్ కి న్యాయం చేసిన

## -బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

పటాన్చెరు ఫిబ్రవరి 01 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)ః బీపటాన్ చెరువు పరిధిలోని కొల్లాపూర్ ఏరియా లో "అల్ట్రా క్రంకిట్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో ఆలీ అనే డ్రైవర్ గత కొన్ని సంవత్సరాలుగా అతను కాంక్రీట్ లారీపై డ్రైవర్ గా పని చేయడం జరుగుతుంది...కొన్ని అనివార్య కారణాల వల్ల లారీ డ్రైవర్ గ మహమ్మద్ అలీ డ్రైవర్ డ్యూటీ మానేయడం జరిగింది... అల్ట్రా క్రాంకిట్ కంపెనీ ఓనర్ నవంబర్ నెల జీతం ఇవ్వకుండా అలీ ని ఇబ్బంది పెట్టరు...వేతనం ఇవ్వకుండా దుర్భాషలాడి అతని బెదిరించి పంపించేవాడు అతనికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు డ్రైవర్ ల ద్వారా తెలుసుకొని బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అతని కార్యాలయం వద్దకు వెళ్లి డ్రైవర్ అలీ కి కు జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నాడు, ఆ



తర్వాత వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన అల్ట్రా క్రంకిట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ దగ్గరికి వెళ్లి ఆలీకి రావలసిన వేత్తనం గురించి మాట్లాడి డ్రైవర్ అలీ కి ఇప్పించడం జరిగింది... డ్రైవర్ అలీ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ చారి, మనోజ్ కుమార్, అనిల్, సుదర్శన్, జగన్, తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ పి షరిష్ సొసైటీ పటాన్చెరు అధ్యక్షురాలుగా నీలం శ్రీ లత

పటాన్చెరు ఫిబ్రవరి 01 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)ఃబీ జిన్నారం మండల పరిధిలోని గడ్డపోతారం పులిగిల్ల ఫంక్షన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో సంగారెడ్డి జిల్లా ఫిషరీస్ సొసైటీ అధ్యక్షుడు సుంకరబోయిన మహేష్ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ ఆధ్వర్యంలో నూతన మండల అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది ఫిషరీస్ సొసైటీ పటాన్చెరు అధ్యక్షురాలుగా జిన్నారని చెందిన నీలం శ్రీలత పటాన్చెరు అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది పెద్దల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది ఫిషరీస్ పటాన్చెరు మహిళా అధ్యక్షురాలు నీలం శ్రీలత మాట్లాడుతూ నాపై నమ్మకం పెట్టుకొని నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నా. ముదిరాజ్ పెద్దలకు మత్స్యశాఖ నాయకులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ఫిషరీస్ సొసైటీ అధ్యక్షులు పిట్టల రవీందర్ ముదిరాజ్ కు సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది నీలం శ్రీలత మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రధాన జీవనాధారం మైనా చెరువు కుంటలను ప్రభుత్వం కాపాడాలని ఆమె కోరారు రిజర్వ్లో సోలార్ సిస్టం ఏర్పాటు చేయవద్దని డిమాండ్ చేశారు మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఆమె తెలపడం జరిగింది నాకు సపోర్ట్ ఇచ్చి నన్ను





పటాన్చెరు అధ్యక్షురాలుగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా నీలం శ్రీలత ముదిరాజ్ ధన్యవాదాలు తెలిపారు

# కల్వచర్ల గ్రామపంచాయతీ సర్పంచి మరియు వార్డ్ మెంబర్లకు సన్మానం



పెద్దపల్లి: రామగిరిబీ ( జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్) పెద్దపెల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామపంచాయతీ పాలకవర్గం నేటితో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ వెంకటరమణారెడ్డి గారికి, ఉపసర్పంచ్ వేము కనకయ్య వార్డు సభ్యుల బూస బాపన్న చావ గణేష్ మంతిని రవీందర్ ఇరువురాల కమల కన్నాల స్రవంతి ఓర్రే స్వరూప కొ ఆప్షన్ మెంబర్స్ బొల్లవరం భాస్కరరావు ఒడితల శారద లకు శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో.. ఎంపీటీసీ కొట్టే సందీప్ పంచాయతీ కార్యదర్శి సాత శ్రీనివాస్ డాక్టర్ ధీరజా అంగన్వాడీ టీచర్స్ వేముల రజిత మైలాగని అనసూయ రమాదేవి ఏఎన్ఎంలు తార తిరుమల ఆశ వర్కర్స్ విజయ స్వప్న రాజ్యలక్ష్మి శారద గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ కనకయ్య శ్రావణ్ గ్రామపంచాయతీ సిబ్బంది పంప్ ఆపరేటర్లు పాల్గొనడం జరిగింది..

# సీట్ లైట్ డొనేట్ చేసిన నందిగామ నాగేష్ ని అభినందించిన జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్



పటాన్చెరు ఫిబ్రవరి 1( జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్) జిన్నారం మండల పరిధిలోని వావిలాల గ్రామనికి చెందిన నందిగామ నాగేష్ గ్రామ అభివృద్ధిలో భాగంగా తన వంతు సహాయంగా గ్రామంలో సీట్ లైట్లు డొనేట్ చేయడం జరిగింది. జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ సర్పంచ్ సుశాంతి నవనీత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించిన గ్రామపంచాయతీ పాలకవర్గం.. ఎంపీపీ మాట్లాడుతూ వావిలాల గ్రామంలో సీట్ లైట్ డొనేట్ చేసిన నందిగామ నాగేష్ ను అభినందించి అతని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గ్రామంలో యువకులు, పెద్దలు గ్రామ అభివృద్ధికిలో పాలుపంచుకొని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వావిలాల పాలకవర్గం నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉట్ల పెద్ద చెరువు నుంచి నీరు వచ్చే కట్టు కాలువ అభివృద్ధి కి శంకుస్థాపన చేసిన

## -సంగారెడ్డి జిల్లా ఫిషరీష్ సొసైటీ అధ్యక్షులు సుంకర బోయిన మహేష్

## -నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఏషియన్ పెయింట్స్ కంపెనీ సౌజన్యంతో అభివృద్ధికి స్వీకారం



పటాన్చెరు ఫిబ్రవరి 01 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)ఃబీ సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని ఊట్ల గ్రామంలో పెద్ద చెరువు నుంచి నీరు వచ్చే కట్టు కాలువ అభివృద్ధి చేయడానికి ఈరోజు నేషనల్ ఆగ్రో ఫౌండేషన్ ఏషియన్ కంపెనీ వారు ముందుకు వచ్చారు కావున సంగారెడ్డి జిల్లా పిషరీష్ సొసైటీ అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభోత్సవం చేశారు ఆయన మాట్లాడుతూ చెరువు కుంటలు అభివృద్ధి చేస్తున్న ఏషియన్ సంస్థ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారాయణ దేవేందర్ సాయికుమార్ ఎంకిరి గారి రవి పూజారి శ్రీను దాది రమేష్ సంస్థ యజమాన్యం గ్రామ ప్రజలు మత్స్యకారులు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## కష్టంలో ఉన్న నిరుపేద కుటుంబానికి

# ఆర్థిక సాయం అందజేత

### జిన్నారం మండల ఎంపీపీ రవీందర్ గౌడ్



**పటాన్చెరు ఫిబ్రవరి 01 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)**బీ సంగారెడ్డి జిల్లా జిన్నారం గ్రామానికి చెందిన కందిపోచయ్య అనారోగ్యంతో చనిపోయిన విషయని స్థానికులు కొరబోయిన నరేష్ యనగండ్ల నరేందర్ ఎంపీపీ రవీందర్ గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా ఎంపీపీ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అండగా నిలిచి మానవత హృదయంతో తనకు తోచిన ఆర్థిక సాయం ఎనగండ్ల నరేందర్ కొరబోయిన నరేష్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదగిరి, ఎర్రవల్లి ప్రవీణ్, మల్లేష్ యాదవ్, దానిని ఎల్లయ్య, పాపయ్య, రాములు, పాల్గొన్నారు.

## పటాన్చెరు లోని గొల్ల బస్తీలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించిన పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్



**పటాన్చెరు ఫిబ్రవరి 01 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)**

బీపటాన్చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ ( గొల్లబస్తీలో )ఈరోజు ఉదయం కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ గొల్ల బస్తీలు నిర్మిస్తున్న యాదవ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా యాదవ సంఘ సభ్యులతో కార్పొరేటర్ మాట్లాడడం జరిగింది.అనంతరం కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సమస్యలను పరిశీలించడం జరిగింది. కొన్ని చోట్ల డ్రైనేజీ లైను వ్యర్థాలతో నిండి జామ్ అయినందున మురుగు నీరు రోడ్లపై నిలుస్తుందనీ, పుడుకుపోయిన వ్యర్థాలను వెంటనే తొలగించాలని కార్పొరేటర్ జిహెచ్ఎం సి సిబ్బందిని ఆదేశించడం జరిగింది

## రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా జిల్లా రవాణా శాఖ అధికారి వారి కార్యాలయంలో వాహన చోదకులకు వైద్య పరీక్షలు.



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 1. జనవాహిణి న్యూస్.**

రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఈరోజు జిల్లా రవాణా శాఖ అధికారి వారి కార్యాలయంలో వివిధ వాహన చోదకులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా బిపి, షుగర్ కంటిచూపు, ఈసీజీ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, రోడ్డు నియమాలపై అవగాహన కల్పించడం జరిగింది. మరియు కేంద్ర ప్రభుత్వము ప్రవేశపెట్టిన గుడ్ సమ్మరిటన్ పథకం పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లాలోని విద్యాసంస్థల వాహన డ్రైవర్లకు వైద్య పరీక్షలు, స్థానిక శాంతిరాం వైద్య కళాశాల వారి వైద్యబృందం సహకారంతో నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి జి.వి.శివారెడ్డి మరియు ఎంవిఐ లు జి.శ్రీకాంత్, జిటి.నాయుడు, రవిశంకర్ నాయక్, ఏఎంవిఐ జి.సుబ్బయ్య, కార్యాలయం ఏవో.కురుమూర్తి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నాయకులనందరిని చూసారు...

# ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపెడతా..!

## -- ఎన్నికల శంకారావాన్ని మోగించనున్న అభిరుచి మధు.

## - నేటి నుంచి ప్రజల్లోకి బీజేపి.



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 1. జనవాహిణి న్యూస్.**

నంద్యాలలో ఎన్నికల వేడి మొదలైంది. ప్రధాన పార్టీలు టికెట్ల టెన్షన్ లో పడ్డారు. చాపకిందనిరులా బీజేపి ఓటర్లను ఆకర్షిస్తుంది. అధిష్టానం బీజేపి కన్వీనర్ల ను ప్రజల్లోకి వెళ్లాలని ఆదేశాలు ఇచ్చారు. రాజకీయాల్లో ఎందరో నేతలను చూసారు, ఎలాంటి అభివృద్ధి చేసారో అందరికీ తెలుసు, ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తానని నంద్యాల బీజేపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా బీజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఎన్నికల కార్యాలయాలు వర్చువల్గా ప్రారంభించారు. నంద్యాల పార్లమెంట్ కార్యాలయాన్ని ఎన్నికల కార్యాలయంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. రేపటి నుంచి దగ్గుపాటి పురంధేశ్వరి ఆదేశాల మేరకు ఎన్నికల శంఖారావం మోగించనున్నారు. ప్రజల ఆశీర్వాదాలు కోసం ఇంటింటికీ కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న పథకాలను వివరించనున్నారు. బీజేపి అభ్యర్థులు విజయం సాధిస్తే కేంద్ర నిధులతో అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. నంద్యాలలో బీజేపి కార్యకర్తల్లో ఉత్సాహం పెరిగింది. నంద్యాల బీజేపి లో అభిరుచి మధు లాంటి గట్టి నాయకుడు దొరకడంతో పట్టణ, గ్రామీణ ప్రాంత వాసుల్లో పార్టీని గెలిపించుకోవాలనే కసి పెరిగింది. రేపటి నుంచి భారీ స్థాయిలో బీజేపి ప్రజల ముందుకు రానుంది. నాయకులకు, అధికారులకు ఎన్నికల రుచి ఎలావుంటుందో అభిరుచి మధు చూపించనున్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో మాజీ కౌన్సిలర్ మేడా మురళీధర్, కసెట్టీ చంద్రశేఖర్, ఇంటి ఆదినారాయణ, గంగాధర్, స్వాతి, నగేష్, బాలముని, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ కాదు మెగా మోసం..!

## - అప్రెంటిస్ విధానం రద్దు చెయాలి.

## - 25 వేలతో మెగా డీఎస్సీ ఇవ్వాల్సిందే.

## - ఎస్.ఎండి. పీడిఎస్యు జిల్లా అధ్యక్షులు.



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 1. జనవాహిణి న్యూస్.**

ఎన్నికల ముందు మెగా డీఎస్సీ ఇస్తామని చెప్పి ఐదేళ్ళగా నిరుద్యోగులను ఊరించి మెగా మోసం చేశారని అంతే కాకుండా అప్రెంటిస్ విధానం తీసుకువచ్చి నిరుద్యోగులను నిలువునా మోసం చేశారని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ అన్నారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎస్ఎండి.రఫీ మాట్లాడుతూ నాణ్యమైన విద్య, ఉన్నత విద్యా ప్రతి ఒక్కరికి అందాలని పదేపదే చెప్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు పాఠాలు చెప్పే ఉపాధ్యాయ ఉద్యోగాలే భర్తీ చేయలేదన్నారు. నాడు నేడు పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోతే ఖర్చు అంతా వృధా కాదా వారు ప్రశ్నించారు ఎన్నికల ముందు రాష్ట్రంలో 25000 ఉపాధ్యాయులు ఖాళీగా ఉన్నాయని వాటిని మెగా డీఎస్సీ ద్వారా భర్తీ చేస్తామని ఐదేళ్ళుగా ఊరించి ఊరించి ఇప్పుడు చావు కబురు చల్లగా చెప్పినట్లు 6100 ఇవ్వంటం మెగా మోసం అన్నారు అందులోనూ అప్రెంటిస్ విధానం తీసుకువస్తున్నారని అప్రెంటిస్ విధానం రద్దు చేయాలన్నారు. ఐదేళ్ళుగా కోచింగ్ సెంటర్లలో హాస్టల్లో రూమ్ లలో ఉంటూ డీఎస్సీ కోసం సిద్ధమవుతున్నారు ఐదేళ్లు కాలంతోపాటు,డబ్బు,యువ శక్తి ప్రభుత్వ విధానాల వలన వృధా అయిందన్నారు. మెగా మోసం చేసిన జగన్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులే కుల్చుతారన్నారు. మెగా డీఎస్సీ ఇవ్వకపోతే మెగా ఓటమి తప్పదన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా ఏపీ నాయిబ్రాహ్మణ సేవా సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.



**బనగానపల్లె ప్రతినిధి. ఫిబ్రవరి 1. జనవాహిణి న్యూస్.**బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేతుల మీదుగా నాయిబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఏపీ నాయిబ్రాహ్మణ సేవా సంఘం సంక్షేమ క్యాలెండర్ 2024 కు సంబంధించిన నూతన క్యాలెండర్ ను బనగానపల్లె లోని ఎమ్మెల్యే నివాస గృహంలో ఆవిష్కరింపజేశారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా నాయి బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు ఇచ్చింది జగనన్న అని అన్నారు. 2024 ఏపీ నాయిబ్రాహ్మణ సంక్షేమ పథకాల క్యాలెండర్ ను ఆవిష్కరించడం సంతోషదాయకమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఊడుమాల్పురం మల్లుగాల్ల సుబ్బరాయుడు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఊడుమాల్పురం మల్లుగాల్ల విజయలక్ష్మి, లోకేష్ వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు సీనియర్ జర్నలిస్ట్ గుంతనాల నాగమణి, జర్నలిస్ట్ పరదేశి సుబ్బయ్య, కొత్తపల్లె తిరుపతయ్య నంద్యాల మండల నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు, పెద్ద రామ పుల్లయ్య నాయి బ్రాహ్మణ సేవా సంఘం వైస్ ప్రెసిడెంట్ నంద్యాల టౌన్, తొండమల్ల బాంబే వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీ, నాగ పుల్లయ్య నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ట్రెజరర్, మధు నాయి బ్రాహ్మణ ఉద్యోగుల శాశ్వత సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీ, శీనయ్య నాయి బ్రాహ్మణ సేవా సంఘం నంద్యాల టౌన్ ట్రెజరర్, ఎంఎస్ గురప్ప నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెన్న చెడుసర్పంచ్ వార్డు నెంబర్లనుసన్మానించిన గ్రామ యువకులు ఉపాధ్యాయులు

**జనవాహిని న్యూస్ (ప్రతినిధి) కృష్ణ ఫిబ్రవరి 01**

వెన్నచేడ్ గ్రామపంచాయతి సర్పంచ్ గా మా పదవీ కాలం నేటితో ముగిసింది . ఈ సందర్భంగా వారికి ఘనంగా సన్మానించిన అంగన్వాడి టీచర్స్ గ్రామ యువజన సంఘాల నాయకులు పాఠశాల సిబ్బంది ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పూలమాలలతో సత్కరించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పుల్లారెడ్డి మాట్లాడుతూమేము ఎన్నిక కావడానికి మాకు పరోక్షంగా, ప్రత్యక్షంగా మా వెన్నుండి మాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు,పేరునా ధన్యవాదములు తెలుపుచున్నాము. అలాగే మాకు మొదటిసారిసర్పంచ్ గా ఎన్నుకున్నందుకు మా గ్రామ ప్రజాలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను మాకు పదవి ఉన్న, లేకున్నా ఎల్లవేళలో ప్రజాసేవలోనే ఉంటాము అని అదేవిధంగా మేము గెలవడానికి వెన్న చెడు గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదములు .నా పేరు ఉండడానికి, ప్రజాసేవ చేయడానికి అవకాశం కల్పించిన ప్రజలకు మరియు గ్రామ వార్డు సభ్యులకు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి కి, గ్రామ సిబ్బందికి హృదయపూర్వక ధన్యవాదములు

మీ... సర్పంచ్ గంగుల పుల్లారెడ్డి



# పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులు రాజకీయాల్లో రాణించాలి.

## - మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్.





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 1. జనవాహిణి న్యూస్.

పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులు అన్ని రంగాలతో పాటు రాజకీయాల్లో రాణించాలని మాజీ రాజ్యసభ సభ్యులు, ఆర్యవైశ్య మహాసభ జాతీయ నాయకులు టీజీ.వెంకటేష్ పేర్కొన్నారు. నంద్యాల జిల్లా నూతన అధ్యక్షునిగా భవనాసి నాగ మహేష్ ప్రమాణస్వీకారం గురువారం నంద్యాల పట్టణం సౌజన్య కన్వెన్షన్ లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీజీ.వెంకటేష్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుండి బీసీలకు, ఎస్సీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రకాల సహకారాలు అందించాయని, కానీ ఆర్యవైశ్యులను ఓసీలని చెప్పి రాజ్యాంగపరంగా ఎటువంటి హక్కులను కల్పించలేదన్నారు. ఆర్యవైశ్యులు కేవలం వ్యాపారాలు చేసి పన్నులు కట్టే యంత్రాల్లా ఈ ప్రభుత్వాలు చూస్తున్నాయని, అందుకే ఆర్యవైశ్య సంఘాల ద్వారా పేద ఆర్యవైశ్యులను ఆదుకునేందుకు ఇదొక సదవకాశమని ఆయన పేర్కొన్నారు. ఆర్యవైశ్యులు అన్ని పార్టీల్లో ఉండాల్సిందేనని వారి స్థాయిని బట్టి వారు రాజకీయంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఆర్య వైశ్యులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని టిజీ.వెంకటేష్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఆర్య వైశ్యులు సనాతన ధర్మాన్ని కాపాడాలన్నారు. ఏపీ, తెలంగాణ ఆర్య వైశ్య సంఘం భవనాల ఏర్పాటుకు 2కోట్లు ఇస్తానని టీజీ హామీ ఇచ్చారు. నంద్యాల జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమని, నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, నూతన కమిటీ ఆర్యవైశ్య పేదలకు సేవలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్య వైశ్యులకు ఒక నిధిని ఏర్పాటు చేయాలని టీజీ డిమాండ్ చేశారు. వైశ్యులపైన దాడులు చేసిన వారికీ, ఈ జాతిని కించపరిచే వారికీ ఖాబర్ధార్ అని టీజీ హెచ్చరించారు. ఐలయ్య ఆర్యవైశ్యులపైన కించపరిచేలా బుక్ రాశారని, ఆ బుక్ ను ఉపసంహరించేంత వరకు వెంటబడ్డామన్నారు. ఆర్యవైశ్య మహాసభకు అధ్యక్షులుగా సత్యనారాయణను ఎంపిక చేశామని, మహాసభ ద్వారా మంచి భవనాలు కట్టి జాతీయ, రాష్ట్రస్థాయిలో ఆర్యవైశ్యులకు సేవలు చేసేందుకే ఆర్యవైశ్య మహాసభ అని ఇందులో రాజకీయాలకు తావు లేదని ఆయన పేర్కొన్నారు. మహాసభ అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ నంద్యాలలో రాజకీయంతో పాటు వ్యాపారవేత్తగా భవనాసి శ్రీరామమూర్తికి మంచి పేరు ఉందని ఆయన లాగానే ఆయన కొడుకు భవనాశి నాగ మహేష్ కూడా రాజకీయంగా, సామాజికంగా సేవలు చేస్తూ ఎదగాలని నూతన అధ్యక్షున్ని ఆయన ఆశీర్వదించారు. అనంతరం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు చిన్న సత్యనారాయణ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలివిది ప్రకాష్ రావు రాష్ట్ర నాయకులు షణ్మగం పోతుల సురేష్ జయంతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నూతన జిల్లా అధ్యక్షునిగా భవనాసి నాగ మహేష్, గౌరవాధ్యక్షులుగా ఖండే శ్యాంసుందర్ లాల్, కార్యదర్శిగా కాల్వ విజయశేఖర్, కోశాధికారిగా మామిళ్ల నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పువ్వాడి భాస్కర్, అదనపు కార్యదర్శిగా మురళి కృష్ణయ్యతో పాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. వీరితోపాటు వాసవి సేవాదళ్ అధ్యక్షుడిగా శ్యాంసుందర్ గుప్తా, ఆర్యవైశ్య యువజన సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా ధనుంజయ, సతీష్, వాసవి మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలుగా సుప్రజ, శ్రీలక్ష్మి లు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం పలువురు పట్టణ ప్రముఖులు, ఆర్యవైశ్యులు నూతన కమిటీని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ పుర ప్రముఖులు, ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సోషల్ మీడియా సైనికులు ఎన్నికలకు సిద్ధం కావాలి...శిల్పారవిరెడ్డి.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 1. జనవాహిణి న్యూస్. రానున్న 2024 సాధారణ ఎన్నికలకు సోషల్ మీడియా సైనికులు సిద్ధం కావాలని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని తేజస్విని హొటల్ నందు నంద్యాల నియోజకవర్గ పరిదిలోని వైఎస్సార్సీపీ సోషల్ మీడియా సైనికుల సమావేశం రాష్ట్ర వైఎస్సార్సీపీ సోషల్ మీడియా కన్వీనర్ వీపీ.మధుసూధన్రెడ్డి అధ్యక్ష్యతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికలకు వైఎస్సార్సీపీ సోషల్ మీడియా సైనికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వైనాట్ 175 ఛాలెంజ్ ను ప్రతి ఒక్క సోషల్ మీడియా సైనికుడు సీరియస్ గా తీసుకొని విజయం సాధించేందుకు కృషిచేయాలన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రిగా జగన్ మోహన్రెడ్డిని, అలాగే నంద్యాల నియోజకవర్గంలో తన విజయానికి సోషల్ మీడియా కృషి అభినందనీయం అన్నారు. ప్రతిపక్ష సోషల్ మీడియాలో వస్తున్న అసత్యపు వార్తలను, దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని, అందుకు ధీటుగా పనిచేయాలన్నారు. నంద్యాల నియోజకవర్గంలో పదవులు చేపట్టిన ప్రజాప్రతినిధులు నంద్యాల అభివృద్ధికి ఏమిచేశారో ప్రజలకు చెప్పాలన్నారు. కొందరు కొత్తగా వచ్చి ఇప్పటికిప్పుడు తమకు అవకాశం కల్పించాలని కోరడం జరుగుతుందని, వారు నంద్యాల అభివృద్ధికి ఏమిచేశారో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. కరోనా కష్టకాలంలో నంద్యాల ప్రజల కష్టాలలో తోడుగా, అండగా తాము నిలిచామని, ఈ ప్రతిపక్ష పాత్రపోషిస్తున్న నాయకులు నాడు ఎక్కడ దాక్కున్నారో చెప్పాలన్నారు. ఎన్నికలు వస్తున్నవేల వీరంతా ప్రజల వద్దకు వెళ్లి మాయమాటలు చెబుతూ శిల్పాకుటుంబంపై, తాము చేస్తున్న సేవాకార్యక్రమాలపై దుష్ప్రచారాలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. చేతనైతే తాము చేస్తున్న సేవాకార్యక్రమాలతో పోటీపడి ప్రజలకు మరింత సేవలను అందించాలన్నారు. తాము గెలిచినా, ఓడినా నిరంతరాయంగా శిల్పాసేవాసమితి ద్వారా సేవాకార్యక్రమాలను కొనసాగిస్తున్నామని, భవిషత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ప్రతి సోషల్ మీడియా సైనికుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి కృ షిచేయాలని కోరారు. సోషల్ మీడియా సైనికులకు తాను, రాష్ట్రంలో జగనన్న అండగా ఉన్నామని, ధైర్యంగా ధూసుకుపోవాలని, ఎన్నికల పోరుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియా సైనికుల కృషిని పార్టీ గుర్తిస్తుందని, వారి భవిషత్తుకు తమవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళారెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కారురవికుమార్, మాజీ కౌన్సిలర్ అమృతరాజ్, సోషల్ మీడియా సైనికులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే చేతుల మీదుగా ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ.



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 1. జనవాహిణి న్యూస్. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి చేతుల మీదుగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంక్షేమ క్యాలెండర్ 2024 కు సంబంధించిన నూతన క్యాలెండర్ ను నంద్యాల లోని ఎమ్మెల్యే నివాస గృహంలో ఆవిష్కరింపజేశారు. నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా నాయి బ్రాహ్మణులకు సంక్షేమ పథకాలు ఇచ్చింది జగనన్న అని అన్నారు. 2024 ఏపీ నాయిబ్రాహ్మణ సంక్షేమ పథకాల క్యాలెండర్ ను ఆవిష్కరించడం



సంతోషదాయకమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఊడుమాల్పురం మల్లుగాల్ల సుబ్బరాయుడు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఊడుమాల్పురం మల్లుగాల్ల విజయలక్ష్మి, లోకేష్ వైఎస్ఆర్సిపి యూత్ కన్వీనర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు సీనియర్ జర్నలిస్ట్ గుంతనాల నాగమణి, జర్నలిస్ట్ పరదేశి సుబ్బయ్య, కొత్తపల్లె తిరుపతయ్య నంద్యాల మండల నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు, పెద్ద రామ పుల్లయ్య నాయి బ్రాహ్మణ సేవా సంఘం వైస్ ప్రెసిడెంట్ నంద్యాల టౌన్, తొండమల్ల బాంబే వెంకటేశ్వర్లు జాయింట్ సెక్రెటరీ, నాగ పుల్లయ్య నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సాంస్కృతిక సంక్షేమ సంఘం ట్రెజరర్, మధు నాయి బ్రాహ్మణ ఉద్యోగుల శాశ్వత సంక్షేమ సంఘం జాయింట్ సెక్రెటరీ, శీనయ్య నాయి బ్రాహ్మణ సేవా సంఘం నంద్యాల టౌన్ ట్రెజరర్, ఎంఎస్ గురప్ప నాయి బ్రాహ్మణ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# న్యూక్లియర్ జూనియర్ కళాశాల వార్షికదినోత్సవ వేడుకలు.

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 1. జనవాహిణి న్యూస్.

స్థానిక పద్మావతి నగర్ నందు గల న్యూక్లియర్ జూనియర్ కళాశాల వార్షిక దినోత్సవాన్ని డి.వై.ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి కళాశాల ప్రిన్సిపల్ ఎస్.మురలీధర్ రెడ్డి ప్రారంభ ఉపన్యాసం ఇచ్చారు . ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవాలని మంచి మార్కులు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. జేఈఈ అడ్వాన్స్ 2023లో ఎం.సతీశ్వర్ యాదవ్ ఐఐటి,హైదరాబాద్ లో,ఎ.గాయత్రి%--% కర్నూల్ ట్రిపుల్ ఐటీ లో, మరియు నీట్ 2023 లో కె.శృతి ఎస్.వి.ఐ.ఎం.ఎస్ తిరుపతి లో ఎంబిబిఎస్ సాధించారు అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఫలితాలలో జిల్లాలోని అత్యుత్తమ మార్కులు సాధించినటువంటి ఎంపీసీ విద్యార్థిలు టి.నాగ శ్వేత, 464/470, వి.దీపక్ 464/470, ఎస్.సాయి మణి భవ్య 464/470, సీఈసీ లో ఎన్.హీనా అనే విద్యార్థిని 500 మార్కులకు గాను 479 మార్కులు, బైపిసి విభాగము నందు 440 మార్కులకు గాను 425 మార్కులు సాధించిన ఎస్.ఇమ్రానా లను మరియు మిగతా టాపర్స్ ని అభినందించారు. కళాశాల డైరెక్టర్ ఎన్.వి.వాసుదేవ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాలకు మంచి ఫలితాలు వచ్చేలా కృషిచేసిన బోధన మరియు బోధ నేతల సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ జి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ వార్షికోత్సవ వేడుక నిర్వహణ చాలా మంచి సంప్రదాయమని ఇలాంటి వేడుకలు విద్యార్థుల మధ్య మంచి ఆరోగ్యకరమైన బాంధవ్యాలు



ఏర్పరచుకుంటారని ఈ కార్యక్రమాల కోసం విద్యార్థులు ఎలా కష్టపడ్డారు అలాగే జాతీయ స్థాయి పరీక్షల కోసం కష్టపడి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎం శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ రాబోయే విద్యా సంవత్సరంలో గత ఫలితాల కంటే అత్యధిక స్థాయిలో ఫలితాలు ఉంటాయని విద్యార్థులు కూడా చక్కటి ప్రణాళికతో కష్టపడుతున్నారని విద్యార్థులను ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రముఖ తెలుగు కవి,చక్ర బిరుదాంకితుడు, కొప్పుల ప్రసాద్ నూతన పుస్తకం, శూన్యపు మనసులో చిగుళ్ళు ను ఆవిష్కరించి ప్రసాద్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాల సంబరాలు, అంబరాన్ని అంటాయి.





# సినిమా వార్తలు



## కామాక్షి.. అందాల ఆరబోత

సినిమాల్లో ఒక విధంగా..అంటే అందంగా, చీరకట్టు ఇలా సంప్రదాయంగా కనిపించే హీరోయిన్లు ..బయట మాత్రం రఫ్ఫాడిస్తారు. వెండితెర మీద సినిమా చూస్తున్నప్పుడు అందులోని కథానాయికలు ఒకలా కనపడతారు, అదే నిజ జీవితంలో సామజిక మాధ్యమంలో వాళ్ళు పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తే తెరమీద చూసింది వీళ్ళనేనా అనే సందేహం వస్తుంది. అంతలా ఒకదానితో ఒకటి అసలు పోలికలు వుండవు. 'మా ఊరి పొలిమేర' సినిమా రెండు పార్టులుగా వచ్చింది, మొదటిది డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో నేరుగా విడుదలైతే, రెండోది థియేటర్స్ లో విడుదలైంది. మొదటి పార్టులో ఎంతో బోల్డ్ పాత్రలో కనపడిన కామాక్షి ఆ సినిమాలో ఒక పల్లెటూరి ఆమె పాత్రలో ఒదిగిపోయింది. ఆ సినిమా ఆమెకి మంచి పేరు తీసుకువస్తే, రెండో పార్టులో కూడా ఆమె అదే పాత్రని కంటిన్యూ చేశారు. ఆ సినిమా పెద్ద విజయం సాధించింది, కామాక్షికి మంచి పేరు తీసుకు వచ్చింది. ఇప్పుడు టాలీవుడ్ ఆమె ఇంకా మంచివి, పెద్దవి చెయ్యాలని అనుకుంటోంది. నిజ జీవితంలో డాక్టర్ గా వున్న కామాక్షి 'పొలిమేర' సినిమా చేతబడి నేపథ్యంగా వచ్చిన కథ కావటంతో, అటువంటివి తాను నమ్మను అని చెప్పారు. ఆ సినిమాకి మాటలు రాయటంలో కూడా కామాక్షి సహాయం చేశారు, అలాగే దర్శకత్వ శాఖలో కూడా పని చేశారు. అన్నీ నేర్చుకోవాలి, తెలుసు కోవాలని అని అంటున్న ఆమె ముందు ముందు దర్శకత్వం చేస్తానేమో అని కూడా చెప్పారు. ఇప్పుడు ఆమె ఒక గ్లామరస్ ఫోటో ఒకటి ఆమె ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేశారు. అది ఇప్పుడు వైరల్ అవుతోంది. అసలు 'పొలిమేర' సినిమాల వేసింది ఈమేనా అని అందరూ ఆశ్చర్యపోతున్నారు. అంతలా ఈ గ్లామర్ ఫోటోలో కనిపిస్తున్నారు కామాక్షి.





## విజయ్ తనకు బాగా కావాల్సిన వాడు

### - నటి రష్మిక మందన్న అంతరంగం

రష్మిక మందన్న ఇప్పుడు మళ్ళీ వార్తల్లో వుంది. ఒక బాలీవుడ్ మీడియాకి తను ఇంటర్వ్యూ ఇచ్చింది, అందులో అన్ని విషయాలు గురించి మాట్లాడుతూ, విజయ్ దేవరకొండ గురించి కూడా మాట్లాడింది. అంటే అతను తనకి ఎంత కావలసినవాడు, అతనితో తనకున్న అనుబంధం అన్నిటికీ ఒక క్లారిటీ ఇచ్చేసింది. తన జీవితంలో విజయ్ ఎటువంటి పాత్ర పోషించాడు అనే విషయం మీద కూడా రష్మిక ఆ ఇంటర్వ్యూ లో మాట్లాడింది.తామిద్దరూ నటులుగా కలిసి పెరిగామని చెప్పుకొంచింది. అందువలన అతను తనకి బాగా కావాల్సిన వాడని, తన జీవితంలో అతని పాత్ర చాలా ముఖ్యమైనది అని కూడా చెప్పింది రష్మిక. 'నా జీవితంలో నేను ఏమి చేసినా అందులో అతని కాంట్రిబ్యూషన్ ఖచ్చితంగా ఉంటుంది. నేను చేసే ప్రతి పనిలో అతని సలహా తీసుకుంటాను, అతని అభిప్రాయం తనకు ఎంతో అవసరమని' రష్మిక ఈ ఇంటర్వ్యూ లో చెప్పింది. ఏదైనా సలహా అడిగితే అతను వెంటనే అవుననే, కాదనో చెప్పాడని, అది ఎందుకు మంచిది, అది ఎందుకు చెయ్యకూడదు అనే విషయాల మీద కూలంకషంగా చెప్పి అప్పుడు తన సలహా ఇస్తాడని చెప్పింది రష్మిక. అందుకే అతను తన జీవితంలో వ్యక్తిగతంగా అందరికంటే ఎంతో ముఖ్యమైన వ్యక్తి అని అతను అంటే ఎంతో గౌరవభావం ఉంటుందని, విజయ్ దేవరకొండ గురించి రష్మీక ప్రస్తావించింది. ఇప్పుడు చెప్పిన ఈ విషయాలను బట్టి, రష్మిక, విజయ్ దేవరకొండల మధ్య వున్న బంధం ఎటువంటిదో అందరికీ అర్థం అయిపోయి ఉంటుంది. ఈమధ్యనే రష్మిక నటించిన హిందీ సినిమా 'యానిమల్' చాలా పెద్ద విజయం సాధించి రష్మిక కి మంచి పేరు తీసుకు వచ్చింది. రణబీర్ కపూర్ ఇందులో కథానాయకుడు, సందీప్ వంగ దర్శకుడు. తెలుగులో కూడా కొన్ని పెద్ద ప్రాజెక్టులు రష్మిక చేతిలో వున్నాయి.

## విశ్వంభర కోసం చిరంజీవి కసరత్తు

చిరంజీవి తన తదుపరి సినిమా దర్శకుడు మల్లిడి వసిష్ఠతో 'విశ్వంభర' సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. సంక్రాంతికి ఒక చిన్న ప్రచార వీడియోని విడుదల చేస్తే అది ఎంత పెద్ద వైరల్ అయిందో కూడా తెలిసిన విషయమే. చిరంజీవి ఈ సినిమా కోసం కొన్ని రోజుల నుండి జిమ్ కి వెళ్లి కసరత్తులు చేస్తున్నారు. అసలు ఈ వయస్సులో చిరంజీవి ఉత్సాహం, అతను కసరత్తులు చేస్తున్న తీరు చూస్తుంటే ఒక యువ నటుడులా కనపడుతున్నారు. అతను అంత చురుకుగా చేస్తున్న ఆ కసరత్తులు వీడియో ఇప్పుడు విడుదల చేశారు, ఇది సామజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతోంది. ఇప్పుడొస్తున్న యువనటులకు చిరంజీవి ఈ వయసులో కూడా చేస్తున్న ఇటువంటి కసరత్తులు స్ఫూర్తినిస్తాయి అనటంలో ఎటువంటి సందేహం లేదు. సినిమా చేస్తున్నప్పుడు ఎంత కష్టపడాలో చిరంజీవిని ఈ వీడియోలో చూస్తే అర్థం అవుతుంది. అతనే ఎన్నోమార్లు అన్నారు, కష్టపడకకుండా చెయ్యకపోతే ఎటువంటి ఫలితం రాదు అని. మొదటి షెడ్యూల్ లో భాగంగా సుమారు రెండు వారాలపాటు ఈ 'విశ్వంభర' సినిమా షూటింగ్ లో చిరంజీవి పాల్గొంటారని తెలిసింది.



## పెళ్ళికి ఇప్పుడే తొందర లేదంటున్న తృప్తి డిమ్రి

యానిమల్ సినిమాతో మంచి గుర్తింపుతో పాటు.. ముందుగా గుర్తొచ్చే పేరు త్రిప్తి డిమ్రి అంతకుముందు ఓ డజన్ సినిమాలకు పైగా చేసిన ఆమెకు రాని గుర్తింపు ఈ ఒక్క చిత్రంతో రావడమేగాక ఓవర్‌నైట్ స్టార్ స్టేటస్ సంపాధించింది. ప్రపంచవ్యాప్తంగా మంచి ఫాలోయింగ్, గుర్తింపు తెచ్చుకుంది. ప్రస్తుతం అ అమ్మడు పేరు వాడుకోకుండా ఏ మీడియా సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు. ఏదో సందర్భంలో ఆమెకు సంబంధించిన ఏదో ఓ వార్త అయ్యేలా ఘనత దక్కించుకుంది. అయితే ఈ ఒక్క యానిమల్ సినిమాతో సాధించిన పేరుతో ఆఫర్లు త్రిప్తి డిమ్రి ఇంటి తలుపు తడుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే తెలుగులో రెండు చిత్రాలకు సైన్ చేసినట్లు తెలుస్తోండగా నమరో నాలుగు బాలీవుడ్ చిగ్రాలను లైన్‌లో పెట్టినట్టు సమాచారం. అయితే ఈ ముద్దుగమ్మ త్వరలోనే పెళ్లి చేసుకోబోతుందనే వార్త నెట్టింట బాగా హల్‌చల్ చేస్తోంది. దే విషయమై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో త్రిప్తి డిమ్రి మాట్లాడుతూ పెళ్లికి సంబంధించి తన మనసులోని మాటను బయట పెట్టింది. ఇప్పట్లో తనకు పెళ్లి చేసుకోవాలనే కోరిక లేదని, ప్రస్తుతానికి నా కేరీర్ పైనే దృష్టి పెట్టానని 2030 తర్వాతే పెళ్లి గురించి ఆలోచిస్తానని స్పష్టం చేసింది. అయితే నాకు కాబోయే భర్తకు చిల్లి గవ్వ ఉండకున్నా ఫర్వాలేదని మంచి మనసు ఉండి అవతలి వారిని అర్థం ేసుకునే గుణం ఉంటే చాలని తెలిపింది. దీంతో ప్రస్తుతం ఈ ముద్దుగమ్మ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో బాగా వైరల్ అవుతున్నాయి.